

80 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-తాళ్లపూడి



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

బల్లిపాడులో 80 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ అధ్యక్షులు ప్రత్తిపాటి అబెడ్నెగో మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో చిత కంటి వైద్య పరీక్షా శిబిరం నిర్వహించారు. నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణ లైన్స్ నేత్ర వైద్యశాల డాక్టర్లు నాగరాజు శ్రావణి ఈశ్వర్‌లు కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 15 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. మరో 25 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందించారు. కార్యక్రమంలో సోషల్ సర్వీస్ సభ్యులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం వేగవంతానికి చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి ఇతర అధికారులు

స్పందన లో వచ్చిన ప్రతి అర్జీని వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మే నెల 9న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న 'జగనన్నకు చెబుదాం', స్పందన అర్జీలు, నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా గృహనిర్మాణ పథకం అమలు తీరు, జగనన్న భూ హక్కు- భూ రక్ష పథకం, నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల అభివృద్ధి, సచివాలయ సేవలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సిఎం జగన్ సమీక్షించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీ లత, ఎస్పి సిహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి, జెసి ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాలన కూడా సంతృప్తి స్థాయిలో సాగుతుందని.. నాణ్యమైన సేవలను అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సిఎం జగన్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలను ఆదేశించారు. వీసీ అనంతరం కలెక్టర్ కె.మాధవీలత అధికారులతో సమీక్షిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యత పథకముల అమలు వేగవంతం చేయాలన్నారు. గృహ నిర్మాణ పథకం నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కింద రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇంటి నిర్మాణాలు చేపట్టవలసి ఉండగా జిల్లాలో 16193 వేల ఇళ్ల నిర్మాణ లక్ష్యానికి గాను 97 శాతం పూర్తయ్యిందన్నారు. ప్రతి శనివారం జగనన్న కాలనీల్లో ఆర్డీవోలు, మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, హౌసింగ్ అధికారులు పర్యటించి లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు పున్షప్రారంభం నాటికి పంపిణీ చేయాల్సిన జగనన్న విద్యా కానుకకు కిట్స్ సంబంధించి విద్యార్థుల సమగ్ర సమాచారం ముందస్తుగా సిద్ధం చేయాలని తెలియజేశారు. నాడు నేడు కింద ఇప్పటికే పాఠశాలలు మొదటి విడత, రెండవ దశలో ఆధునీకరణ, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను పూర్తి పారదర్శకతతో సమగ్రంగా శాశ్వత పరిష్కరించాలన్నారు. మే నెల 9న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న జగనన్నకు చెబుదాం.. కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, డిఆర్ఒ జె.నరసింహులు, డిపిఒ పి.జగదాంబ, డిఇఒ ఎస్.అబ్రహం, ఎడి సర్వే లక్ష్మణరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్


ఇళ్ల పట్టాలు అందజేస్తున్న హోం మంత్రి తానేటి వనిత

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. కొవ్వూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వాసులకు శుక్రవారం ఆమె ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడతగా మొత్తం 780 కుటుంబాలకు పట్టాలు పంపిణీ జరుగుతుందని, అర్హులు ఎవరైనా మిగిలి ఉన్నా అందరికీ పంపిణీ చేస్తామన్నారు. ఇందిరమ్మ కాలనీలో ప్రజలు ఇంటి పట్టాలు ఒరిజనల్స్ లేక తీవ్రఇబ్బందులు పడేవారని, ఇకపై ఆ సమస్య లేకుండా అర్హులందరికీ వారి పేరు మీదన ఇంటి పట్టాలను అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని వెన్నెండ్లే దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపించగలిగామన్న ఆనందం ఉందన్నారు. సిఎం జగన్ జిఒ నెం. 253ని ఫిబ్రవరి-2023లో జిఒ నెం.60గా మార్పుడం వల్ల ఇది సాధ్యమైందని తెలిపారు. కేవలం 10 రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపామన్నారు. కానీ వాస్తవానికి ఇది దీర్ఘకాలిక సమస్య అని తెలిపారు. సాధారణంగా ఇంటి స్థలాలకు పట్టాలు ఇస్తామని, కానీ కాలనీ ఇక్కడ ఇళ్లకే పట్టాలు ఇవ్వడం వెనుక ప్రభుత్వం కష్టం ఎంతో ఉందన్నారు. సిఎం జగన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో జిఒ నెంబర్ 60 ఇవ్వడం ద్వారా ఇది సాధ్యమైందన్నారు. జిఒ వచ్చిన తర్వాత త్వరితగతిన ఇళ్ల పట్టాలు అందించడానికి వాలంటీర్ వ్యవస్థ, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి ఉందన్నారు. మన అవసరాలు తెలుసుకుని మన ఇంటి ముంగిటే సేవలు అందించడం రాష్ట్రంలోని సుపరిపాలనకు నిదర్శనం అన్నారు. ఇప్పుడు అందించే పట్టాతో ఇంటిపై బ్యాంకు లోన్ సదుపాయం పొందవచ్చని, కానీ అమ్ముకోవాలంటే 10 సంవత్సరాల తర్వాతనే సాధ్యమని హోం మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పట్టాలు పంపిణీ చేసిన అనంతరం సిఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్, మాజీ ఎంఎల్‌సి శివ రామకృష్ణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రత్నకుమారి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** అధికారంలోకి వచ్చిన జగనన్న ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ముందుగా చెప్పని ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తోందని హోం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. ప్రభుత్వం చేపట్టిన గడప..గడపకు మన ప్రభుత్వం నియోజకవర్గంలో 101వ రోజు కార్యక్రమం తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వనిత గడపగడపకు వెళుతూ మహిళలను లబ్ధిదారులను కలిసి వారు అందు కుంటున్న సంక్షేమ పథకాల వివరాలు తెలుసు కోవడంతో పాటు జగనన్న అందిస్తున్న పథకాలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బందిని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అన్న దేవరపేట కార్యక్రమంలో మంత్రితోపాటు జెడ్‌పి వైస్ ఛైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, వైసిపి జిల్లా నాయకులు పోసిన శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో పశువైద్యుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సమాజంలో పేద, మధ్య తరగతి రైతు కుటుంబాలు పాలు, మాంసము గుడ్ల ఉత్పత్తి ద్వారా కుటుంబ పోషణ పొందుతున్నారని వారికి నిత్యమూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న పశు వైద్యుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరు ఛాంబరు లో జిల్లా వ్యాప్తంగా ఉన్న పశు వైద్య పట్టభద్రులు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆధ్వర్యంలో ప్రపంచ పశువైద్య దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో పశువైద్యుల పాత్ర అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్నదన్నారు. ఈ సందర్భంలో జిల్లాలో పశు పోషణలో ప్రతిభ కనబరిచిన రైతులను ఘనంగా జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎస్‌టిజి.సత్యగోవింద్ సన్మానించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ పశువైద్య సిబ్బందికి ప్రపంచ పశువైద్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయం నందు జిల్లాలోని పశు వైద్య పట్టభద్రుల సేవా సంఘం, పశు సంవర్ధక అధికారుల సేవా సంఘం సంయుక్తంగా వివిధ సాంకేతిక సెమినార్లు నిర్వహించారు. అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా.ఎస్‌టిజి.సత్యగోవింద్ ప్రతిభ కనబరిచిన దిగువ పశు వైద్యులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

ఇంటర్న్‌షిప్‌తో యువతకు ఉపాధి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం యువతకు మెరుగైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన దిశగా చదువుతో పాటుగా ఇంటర్న్ షిప్ కార్యక్రమానికి రూప కల్పన చేసిందనిజిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన డిగ్రీ ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ కి సంబంధించిన ఆరు నెలల ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం పై నిర్వహించిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఆయన ప్రభుత్వ , ప్రవేటు కాలేజీలు తమ విద్యార్థుల కోసం సమీపంలో ఉన్నటువంటి కంపెనీలు, అలాగే మన రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ కంపెనీలకు కూడా స్టూడెంట్స్ ని పంపించి, ఆయా కంపెనీల్లో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంచే దిశలో సమగ్ర సమాచారాన్ని సేకరిస్తామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో పెట్టుకుని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వికాస కేంద్రం కూడా ఈ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కు సంబందించిన సమగ్రమైన సమాచారాన్ని ఆయా కాలేజీలకు అందజేస్తూ, అనుసంధాన కర్తగా వ్యవహరిస్తూ కాలేజీలకు తమ వంతు సహాయం అందచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వికాస పీడీ లచ్చారావు, జిఎం ఇండస్ట్రీస్ కె.వెంకటేశ్వరరావు, రాజ మహేంద్రవరం వికాస మేనేజర్ సత్య నారాయణ, నన్నయ యూనివర్సిటీ ఇంటర్న్‌షిప్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీ ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై వినతి

ప్రజాశక్తి-గోపాలపురం

నూక శాతంతో సంబంధం లేకుండా రైతుల వద్ద నుంచి అదనపు సొమ్ము వసూలు చేయకుండా ధాన్యం కొనుగోలు జరపాలని రైతులు తహశీల్దార్ రవీంద్రనాథ్‌కు విన్నవించారు. శుక్రవారం చిట్యాల, వెంకటాయపాలెం, చెరుకుమిల్లి రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో సమస్య పరిష్కారం కాకపోవడంతో మరోసారి తహశీల్దార్, మండల అగ్రికల్చర్ అధికారి, ఎంపిడిఒ అధికారులను రైతులు రెవెన్యూ కార్యాలయంలో కలిశారు. అయితే అధికారులు ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. దీనిపై ఎటువంటి న్యాయం జరగకపోవడంతో శనివారం జెసిని కలిసి సమస్యను వివరిస్తామని వారు

సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్పందన కార్యక్రమం మే 1వ తేదీ సోమవారం నుంచి రెవెన్యూ డివిజన్ అధికారి (సబ్ కలెక్టర్) వారి కార్యాలయం రాజమహేంద్రవరం నందు నిర్వహిస్తారని ఆర్‌డిఒ ఎ. చైత్ర వర్షిణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం డివిజన్ పరిధి లోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఒ విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలో ఉన్న డివిజన్ స్థాయి అధికారులు ఇకపై ప్రతి సోమవారం రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయం నందు నిర్వహించే స్పందన కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న చందన్ నాగేశ్వర్

అర్హులందరికీ పథకాలు

ప్రజాశక్తి-కడియం


అర్హులందరికీ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందనిరూరల్ వైసిపి కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. వీరవరంలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రజలు పలు సమస్యలను చందన దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్‌ల డైరెక్టర్ లు దొంతంశెట్టి వీరభద్రయ్య, భీమిరెడ్డి నాగేంద్ర, జెసిఎస్.కన్వీనర్ తాడాల విష్ణు చక్రవర్తి , గ్రామ సర్పంచ్ బత్తుల నళినీ రాము తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

దివంగత వేగేశ్వరపురం గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మిరెడ్డి వెంకటేశ్వరావు సేవలు చిరస్మరణీయమని పలువురు అన్నారు. శుక్రవారం వెంకటేశ్వరరావు ద్వితీయ వర్ధంతి ప్రస్తుత గ్రామ సర్పంచ్ కె.పరశురామారావు ఇంటి వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్వ రరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటేశ్వరరావు సతీ మణి మాజీ ఎంపిపి కె.వీరరాఘవమ్మ, కె.రమణ, తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం


పూల మాల వేస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల, నాయకులు

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతిని శుక్రవారం టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కష్ణ ఆధ్వర్యంలో గత 11 నెలలుగా చేపడుతున్న ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్‌టిఆర్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరికి మోరంపూడి సెంటర్లో ఉన్న గన్నీస్ శుభమస్తు ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఆత్మీయ సత్కార సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు గన్ని కృష్ణ అధ్యక్షత వహించారు గన్ని కృష్ణ మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు గత ఏడాది మే 28 నుంచి ప్రారంభం అయ్యాయని, నాటి నుంచి నేటి వరకూ ప్రతి నెలా 28వ తేదీన రాజమహేంద్రవరం కేంద్రంగా ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చినట్లు సభ దృష్టికి తెచ్చారు. సభ ప్రారంభానికి సూచికగా నగర మాజీ మేయర్ పంతం రజనీ శేషసాయి, ఇతర మహిళా మాజీ కార్పొరేటర్ల చేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం పార్టీ నాయకులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గన్ని కష్ణ, ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసు, వాసిరెడ్డి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, తదితరులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యుత్ వినియోగదారులకు అవగాహన

ప్రజాశక్తి-గోపాలపురం


వినతిపత్రం అందజేస్తున్న పలువురు వినియోగదారులు

గోపాలపురం విద్యుత్ శాఖ కార్యాలయం నందు విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై శుక్రవారం సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్‌ఎఫ్ ఛైర్పర్సన్ బి.సత్యనారాయణ, రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి, సభ్యులు (సాంకేతిక) పి. శ్రీనివాసరావు, స్వతంత్ర సభ్యులు రాయసం సురేంద్ర కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి 1912 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలని, లేదా సమస్యల పరిష్కార న్యాయస్థానంకు పోస్టు ద్వారా పంపించి త్వరితగతిన న్యాయం పొందాలని ఛైర్‌పర్సన్ బి.సత్యనారాయణ, రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి కోరారు. పలువురు విద్యుత్ వినియోగదారులు వినతి పత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వీరభద్రరావు, ఎడిఇ రవిశంకర్, ఎఇ మల్లేశ్వరరావు, విద్యు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గోపాలపురంలో బ్రాంచ్ ప్రారంభిస్తున్న దృశ్యం

ముత్తూట్‌లో తక్కువ వడ్డీకి రుణాలు

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రజల అవసరతలకు ముత్తూట్ ఫైనాన్షియర్ లిమిటెడ్ ద్వారా అతి తక్కువ వడ్డీకి రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని ఆ శాఖ స్టేట్ హెడ్ కె.కన్నబాబు పేర్కొన్నారు. శుక్రవారం గోపాలపురం నందు ముత్తూట్ మినీ ఫైనాన్షియస్ లిమిటెడ్ బ్రాంచ్ ను గోపాలపురం వర్తక సంఘం ప్రెసిడెంట్ వింత ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ దేశంలో 863 బ్రాంచ్ లు ఉన్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో 118 వ బ్రాంచ్ శుక్రవారం ప్రారంభించినట్లు తెలిపారు. అతి తక్కువ వడ్డీకి ఇటువంటి సర్వీసు ఛార్జెస్ లేకుండా ప్రజలకు రుణాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ వి. రాజేష్, బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

మెరుగైన సేవలే లక్ష్యం

ప్రజాశక్తి-తాళ్లపూడి

రైతులకు, ప్రజలకు అవసరమైన సేవలు, రుణాలు అందించడమే లక్ష్యమని ప్రక్కిలంక ఎస్‌బిఐ వ్యవసాయ అభివృద్ధి శాఖ పనిచేస్తుందని ఆర్‌ఎం.రంగాచార్యులు అన్నారు. శుక్రవారం బ్యాంకు ఆవరణలో ఖాతాదారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 ఎస్‌హెచ్‌జి గ్రూపులకు రూ.3 కోట్ల మేర రుణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎం.ప్రకాష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభ బహిష్కరణ

ప్రజాశక్తి-రాజానగరం

గ్రామ ప్రజలకు, వార్డు సభ్యులకు ప్రాధాన్యత లేకుండా కేవలం వైసిపి సమావేశం వలే రాజానగరం గ్రామ సభ నిర్వహిస్తున్నారని వార్డు సభ్యులు గ్రామ సభను బహిష్కరించారు. గ్రామ ప్రత్యేక అధికారి బి.రామారావు అధ్యక్షతన రాజానగరం పంచాయతీ గ్రామ సభ శుక్రవారం నిర్వహించారు. అయితే ఇది గ్రామ సభలా లేదని వైసిపి సమావేశం వలే ఉందని 10వ వార్డు సభ్యుడు కుర్రి నాగబాబు, వార్డు సభ్యుల భర్తలు పిడుగు సురేష్, గొంతిన సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముప్పిడి శ్రీను, నాగేశ్వరావు, లోడగల శ్రీను తదితరులు సచివాలయం రహదారిపై ఆందోళన చేశారు. ఆందోళన విరమించాలని పోలీసులు కోరారు. ఆందోళన కొనసాగించచడంతో వారిని అరెస్టు చేశారు.

డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లాలో రాయితీతో డ్రిప్ పరికరాల కొరకు దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నామని జిల్లా సూక్ష్మ సేద్య అధికారి ఎస్. రామ్ మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరముకు గాను తూర్పు గోదావరి జిల్లాలోని పంటలకు 3000 హెక్టార్ల లక్ష్యాన్ని రాయితీ పై డ్రిప్ పరికరాలు 11 మైక్రో ఇరిగేషన్ కంపెనీల ద్వారా పంపిణీ కొరకు నిర్దేశించిందన్నారు. తూర్పు గోదావరి జిల్లా కు చెందిన ఔత్సాహిక రైతులు డ్రిప్ పరికరములు రాయితీతో పొందుటకు దరఖాస్తు చేసుకొనుటకు, తమ దగ్గరలో ఉన్న ఆర్‌బికెల్లోని విహెచ్ఎ / విఎఎల ద్వారా తగిన ధవపత్రములతో వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. పూర్తి వివరముల కొరకు ఆయ మండలాల ఉద్యానాధికారులను మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులను గాని సంప్రదించాలన్నారు. ఉద్యానాధికారుల మండలాలు వారీగా సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ వివరాలు నల్లజర్ల -7995086870, దేవరపల్లి, నిడదవోలు, గోపాలపురం- 79950 86871, కొవ్వూరు, చాగల్లు, తాళ్ళపూడి, ఉండ్రరాజవరం, పెరవలి- 7995086861, అనపర్తి, రంగంపేట, బిక్కవోలు, రాజా నగరం- 7995086841, కోరుకొండ, గోకవరం, సీతానగరం - 79950 86840, కడియం, రాజమహేంద్రవరం రూరల్ - 7995086839.

పాదయాత్రలో ఆతిథ్యం మరువలేనిది

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం మండలంలోని నిర్వహించిన పాదయాత్రలో రాత్రి సమయంలో బస చేసిన ఇంటి వారు ఇచ్చిన ఆతిథ్యం మరువలేనిదని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం గోకవరం మండలంలో జ్యోతుల నవీన్ కుమార్ దంపతులు పర్యటించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మాపై చూపించిన ప్రేమ అభిమానాలకు ఎప్పటికీ మరువలేనని అన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీపై శిక్షణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సామాజిక తనిఖీ అవసరాన్ని, నిర్వహణా పద్ధతి యాప్ లో నమోదు చేసే విధానం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఇఒ పివిఎస్.నాగరాజు తెలిపారు. ఆయన అధ్యక్షతన శుక్రవారం ఉండ్రాజవరం జెడ్‌పి పాఠశాల్లో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో మండలములోని 40 ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిక్షణ పొందినట్లు ఆయన తెలిపారు. మాస్టర్ రిసోర్స్ పర్సన్ గా కె.శ్రీనివాసరావు వ్యవహరించిన ఈ కార్యక్రమాన్ని ఎమ్ఇఒ గౌరీ శంకర్, ఎం.ఐ.ఎస్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ నరసింహ రెడ్డి పరిశీలించారు.



కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, షోరూమ్ నిర్వాహకులు

పిఎంజె ఆభరణాల షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలో తిలక్ రోడ్డులో పిఎంజె జ్యువెల్స్ కొత్త స్టోర్ ప్రారంభమైంది. ఇది దక్షిణ భారతదేశంలో పిఎంజె 28వ స్టోర్. బ్రాండ్ విస్తరణ ప్రణాళికలలో భాగంగా ఎపిలో 15వ స్టోర్. పిఎంజె జ్యువెల్స్ డి2హెచ్ వెర్టికల్ హెడ్ రామ్‌రెడ్డితో పాటు రాజమహేంద్రవరం అర్బన్ ఎంఎల్ఎ ఆదిరెడ్డి భవాని, కలెక్టర్ డాక్టర్ కె.మాధవి లత, రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. పిఎంజె నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఎంఎల్ఎ ఆదిరెడ్డి భవాని మాట్లాడుతూ, పిఎంజె ఆభరణాల కలెక్షన్స్ అద్భుతంగా ఉన్నాయి. రామ్‌రెడ్డి మాట్లాడుతూ మేం సమీప భవిష్యత్తులో ఆంధ్ర ప్రదేశ్ అంతటా పిఎంజె జ్యువెల్స్ ఉనికిని విస్తరిస్తామన్నారు.

కందుకూరిలో నేషనల్ వెబినార్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్‌పై నేషనల్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఎవేర్నెస్ మిషన్ ఐక్యుఎసి, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్ నిర్వహించారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్య అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు ఎన్ఐపిఎఎమ్ అధికారి కె. వీరరాఘవులు, ఐపిఒ, గవ్నమెంట్ ఆఫ్ ఇండియా, చెన్నై మాట్లాడుతూ మేధా సంపత్తి హక్కుల విధానం రకాలు ఉదాహరణలతో వివరించారు. విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు సవివరణ ఇచ్చి వెబినార్‌ను విజయవంతం చేశారు. ఈ ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ బి.అనురాధ సూర్యకుమారి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి సూరిబాబు అధ్యాపకులు బి.వనజారత్నం, ఎస్.లక్ష్మి, కె.వీరలక్ష్మిదేవి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డిగ్రీ విద్యార్థినిలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఎవేర్నెస్ మిషన్ ఐక్యుఎసి, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ లను కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కష్ణ అభినందించారు.


ప్రతిభ కనబరిచిన విద్యార్థినులతో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

ఇంటర్ విద్యార్థినులకు మంత్రి అభినందన

ప్రజాశక్తి-గోపాలపురం

దేవరపల్లి మండలం యర్నగూడెం జూనియర్ కళాశాల విద్యార్థిని కోనా హారిక 939 మార్కులు , గోపాలపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిని మౌనిక 968 మార్కులతో ఇంటర్ పరీక్షల్లో సాధించారు. వీరి ప్రతిభను గుర్తించి విద్యాశాఖా మంత్రి బొత్ససత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో కలిసేందుకు వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఉన్నత విద్యకోసం సహకారం అందిస్తామన్నారు. అనంతరం మంత్రి బొత్స మాట్లాడుతూ ప్రయివేటు విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు మంచి ఫలితాలను అందిస్తున్నాయన్నారు. అందుకు ఇద్దరు బాలికల ఇంటర్ పరీక్ష ఫలితాలే ఉదాహరణ అని అన్నారు. జగనన్న ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. యర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు, వైసిపి గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు, యర్నగూడెం గ్రామ సర్పంచ్ బొంతా భరత్ బాబు, కళాశాల అభివద్ధి కమిటీ చైర్మన్ నరహరిశెట్టి రాజేంద్రబాబు సమావేశంలో పాల్గొన్నారు.

కొమరిపాలెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-బిక్కవోలు

కొమరిపాలెంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈ గ్రామంలో చాలా మంది మహిళలు, వృద్ధులు, రైతులు, భవన నిర్మాణ కార్మికులు వైసిపి ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. వైసిపి ప్రభుత్వ పరిపాలనపై ప్రజలు తీవ్రమైన అసంతప్తి వ్యక్తం చేస్తు న్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా సాంస్కతిక విభాగ అధ్యక్షులు దేవానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

భార్య, అత్తపై హత్యాయత్నం

ప్రజాశక్తి - ఐ పోలవరం

భార్య, అత్తపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం జి.వేమవరంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన నిచ్చినకోళ్ల బలరామ్ గుత్తెనదీవి సెంటర్ జ్యోతిస్టూడియో పైన ఉన్న రూములో రెండు నెలల నుండి కుటుంబంతో అద్దెకు ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య, భర్తలు తరచూ గొడవ పడేవారు. శుక్రవారం కూడా వారు గొడవ పడ్డారు. ఆగ్రహం చెందిన బలరామ్ అక్కడ ఉన్న కత్తితో భార్య, అత్తపై దాడి చేశాడు. అనంతరం చీమల మందు తాగాడు. అక్కడ ఉన్న స్థానికులు పోలీస్‌లకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. వారిని 108 అంబులెన్స్‌లో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు.

చోరీ కేసులో ఏడాది జైలుశిక్ష

ప్రజాశక్తి . కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలం వల్లూరులో 2019 ఆగస్టు 23న జరిగిన బంగారం దొంగతనం కేసులో ముద్దాయికి ఏడాది జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ ఆలమూరు జెఎఫ్ సిఎం కోర్టు జడ్జి కె.దైవకప శుక్రవారం తీర్పు చెప్పారు. అంగర ఎస్ఐ బి.చంటి తెలిపిన వివరాల ప్రకారం వల్లూరు గ్రామంలోని వల్లూరి సీతారత్నంకు చెందిన నగదు, బంగారం, వెండి ఆభరణాలను నిందితులు పతివాడ లోవరాజు, మండెల సూర్య భాస్కరరావు, దొంగిలించారు. మండెల నాగ భాస్కరరావును విచారణలో ఇంతకు ముందే జైలు శిక్ష విధించగా , పతివాడ లోవరాజుకు శుక్రవారం శిక్షను ఖరారు చేశారు. వల్లూరులో గత 2022 డిసెంబర్ 19న జరిగిన మోటారు సైకిల్ దొంగతనం కేసులో నేరం రుజువు కావడంతో నిందితులైన వీరిద్దరికి ఏడాది జైలు శిక్ష, రూ. 1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కాగా ఎపిపి వి.శ్రీరామమూర్తి ఈ కేసులను వాదించారు.

వెండి వస్తువుల చోరీ

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మెయిన్ రోడ్డులోని భాగ్యలక్ష్మి ఫైనాన్స్ షాపు వద్ద శుక్రవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు వెండి వస్తువులు, సెల్ ఫోన్ చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు షాపు గ్లాస్ డోరు పగులగొట్టి షాపులోకి వెళ్లి బీరువాలో ఉన్న సుమారు కేజీ వెండి వస్తువులు, సెల్ ఫోన్‌ను అపహరించుకు పోయారు. దుకాణ యజమాని ఈదల వీరభద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ కోన అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం క్లూస్ టీం సంఘటనా స్థలానికి వచ్చి ఆధారాలు సేకరించారు.

ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కొత్తపేట

మండల పరిధిలోని కండ్రిగ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో అమలాపురం వైపు నుంచి వస్తున్న కారు, కొత్తపేట నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మోటార్ సైకిల్ మీద వెళ్తున్న యువకుడు పది మీటర్ల దూరంలో పడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు 108 సహాయంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనలో కారు, బైక్ ఎదురు భాగం దెబ్బతిన్నాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

డ్రైవర్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి - కొత్తపేట

మద్యం సేవించి బస్సు నడుపుతున్న భాష్యం స్కూల్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి బస్సును సీజ్ చేశామని ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. మద్యం సేవించి బస్సును నడుపుతున్నా పాఠశాల యాజమాన్యం పట్టించుకోకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఎంఇఒ దంపతులతో ఎంఎల్ఎ రాపాక, ఉపాధ్యాయులు

ఎంఇఒ విజయశ్రీకి సన్మానం

ప్రజాశక్తి - రాజోలు

జిల్లా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా అవార్డు అందుకున్న రాజోలు ఎంఈఓ ముంగండ విజయశ్రీకి శుక్రవారం ఘన సన్మానం చేశారు. రాజోలు మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో హెచ్ఎం ఎం.సుహాసిని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎంఇఒ విజయశ్రీ నాడు-నేడు పనులను విజయవంతంగా పూర్తి చేయించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు విద్యార్థులకు సమర్థవంతంగా అందేలా కృషి చేశారని అన్నారు. విద్యాభివృద్ధిలో రాజోలు మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపారని కొనియాడారు. అనంతరం ఎంఇఒ విజయశ్రీ దంపతులను శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా శ్రీనివాస్, తహశీల్దార్ బి.ముక్తేశ్వరరావు, పి.గన్నవరం ఎంఇఒ కోన హెలీనా, సర్పంచ్ రేవు జ్యోతి, వైస్ ఎంపిపి అనందరాజు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కె.రాజబాబు, ఎస్‌టియూ అధ్యక్షుడు రాపాక రామకృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23 మంది విఆర్ఒలకు ఉద్యోగోన్నతి

కాకినాడ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 23 మంది విఆర్ఒలకు సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లా ఈ మేరకు నియామక పత్రాలు అందించారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న విఆర్ఒలకు సీనియారిటిని అనుసరించి ఉద్యోగోన్నతి కల్పించామని ఆమె తెలిపారు. ఉద్యోగోన్నతి పొందిన ప్రతి ఒక్కరూ మరింత అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్, ఎఒ శ్రీనివాసు, రాష్ట్ర విఆర్ఒల సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్.చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఫైబర్ బోట్ల తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

రూ.10 లక్షలు ఆస్తి నష్టం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం కోరంగి పంచాయతీ సుబ్బారాయుడు దిమ్మ సమీపంలో 216 జాతీయ రహదారి చెంతన ఫైబర్ బోట్ల తయారీ కేంద్రంలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఫైబర్ బోట్ల తయారీ కేంద్రం పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ విద్యుత్ వైర్ల నుంచి షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో జీసస్ కింగ్ ఫైబర్ రిపేరింగ్ వర్క్ యజమాని గుత్తుల శ్రీనివాస్‌కు చెందిన 40 ఫైబర్ బోట్లు పూర్తిగా అగ్నికాహుతయ్యాయి. ఈ ప్రమాదంలో తయారీ బోట్లతో సహా తయారీకి ఉపయోగించే సామాగ్రి, తయారీ కేంద్రం పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ. 10 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. స్థానికులు కాకినాడ జగన్నాథపురం అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే తయారి కేంద్రం పూర్తిగా దగ్ధమైంది. అయితే దగ్గరలో ఉన్న ఒఎన్‌జిసి, రిలయన్స్ సంస్థలకు చెందిన అగ్నిమాపక సిబ్బంది స్పందించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



దగ్ధమవుతున్న బోటు తయారీ కేంద్రం

కోరంగి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు.

న్యాయం చేయాలి

సెర్ప్ సిఇఒకు ఐకెపి జిల్లా మేనేజర్ ఫిర్యాదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జిల్లాల పునర్విభజన కారణంగా తనకు జీతం ఇవ్వకుండా, ఎక్కడ పనిచేయాలో చెప్పకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని జిల్లా సమాఖ్య మేనేజర్ వాడ్రేవు శేషగిరిరావు రాష్ట్ర సెర్ప్, పిఆర్ అండ్ ఆర్‌డి ముఖ్య ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లా డిఆర్‌డిఎ, క్రాంతి పథంలో 12 ఏళ్లుగా జిల్లా మేనేజర్‌గా పనిచేస్తున్న తనపై జిల్లా అధికారులు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సిబ్బంది అందరికీ



బదిలీ ఉత్తర్వులు ఇచ్చి తనకు మాత్రం ఇవ్వలేదన్నారు. నాలుగు నెలలగా జీతాలు లేకుండా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం జిల్లా సమాఖ్యలో చేరమని చెప్పారన్నారు. అక్కడ విధుల్లో చేరేందుకు వెళ్తే, తన సేవలు అక్కర్లేదని కాకినాడ జిల్లా డిఆర్‌డిఎ పీడీకి లెటర్ పెట్టి వెనక్కి పంపించేశారని తెలిపారు. తిరిగి కాకినాడ జిల్లా మేనేజర్‌గా విధుల్లో చేరానని తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నుంచి ఇప్పటివరకు తనకు ఎలాంటి జీతాలు ఇవ్వలేదని తెలిపారు. హాజరు బుక్కులు తనకు కనిపించనీయకుండా దాచిపెడుతున్నారని తెలిపారు. తాజాగా జిల్లా సమాఖ్య గదికి కొత్త తాళాలు వేసి ఇబ్బందులకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో విజయవాడలో సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చానన్నారు. సెర్ప్ డైరెక్టర్‌కు మార్చి 15న వినతి పత్రం ఇచ్చానన్నారు. వారు కాకినాడ జిల్లా డిపిఎం ఐబి టి.బాబురావుతో ఫోనులో సంప్రదించారన్నారు. మరోమారు కమ్యూనిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి వేతన బకాయిలు చెల్లించి, విధుల్లోకి తీసుకోవాలని సూచించారన్నారు. కాని సమావేశం నిర్వహించకుండా తనను రాజమహేంద్రవరం పంపారన్నారు. 56 ఏళ్లవయస్సులో తనకు బయట ఏ ఉద్యోగం దొరకదని, తనకు అధికారులు న్యాయం చేయాలని కోరారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీ వంగా గీతా అన్నారు. స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.22 లక్షలతో స్థానిక లలిత ఇండస్ట్రీస్ అధినేతలు మట్టే సత్య ప్రసాద్,శ్రీనివాస్ లు సమకూర్చిన వైద్య పరికరాలు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పారిశ్రామిక సంస్థలు కూడా సహకారం అందించాలన్నారు. జెసి ఇలక్కియా, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి మాట్లాడారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం, పారిశ్రామిక సంస్థలు కృషి చేయాలన్నారు. డిసిహెచ్‌ఎస్ సిబి విష్ణువర్ధని మాట్లాడుతూ దాతల సహకారంతో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆదేశ్‌బాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యకుమారి, జడ్‌పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసిమంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్,కనకాల మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐ పోలవరం జడ్‌పిటిసికి సన్మానం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు శుక్రవారం జడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సురేష్‌బాబు మాట్లాడుతూ హైస్కూల్ క్రీడా ప్రాంగణం క్రీడలకు అణువుగా లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారన్నారు. జడ్‌పిటిసి దృష్టికి తీసుకొని వెళ్లగా రూ.4 లక్షల విరాళాన్ని అందించారు. ఆ నిధులతో క్రీడా ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. జడ్‌పిటిసి సభ్యులు సతీష్ రాజు మాట్లాడుతూ నిధులు రావడం ఆలస్యం అవ్వడంతో తన సొంత డబ్బులను ఇచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోర్త రాణి, మిరియం జ్యోతి, సర్పంచ్, మండల సమాఖ్య అధ్యక్షులు దంతులూరి రాఘవ రాజు, సొసైటీ అధ్యక్షులు భూపతిరాజు, సుభద్రరాజు, విత్తనాల శ్రీనివాసరావు, ముసునూరి శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పిఠాపురం

సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో నిర్వహించే ఉచిత శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఎంఇఒ ఆర్‌వి.ప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 ఏళ్లుగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించుచున్న మిత్రమండలి సభ్యులను అభినందించారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిత్రమండలి అధ్యక్షులు తోట శ్రీనివాసు మాట్లాడుతూ మే 1 నుంచి 15 వరకూ పాత బస్టాండ్ వద్ద గల శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. సోషల్ వెల్ఫేర్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అప్పారావు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులలో స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్, క్రియేటివ్ ఆర్ట్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తదితర అంశాలలో శిక్షణ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, చిన్నారి సతీష్, పోతుల శ్రీనివాసు,పి వేణు,కామరాజు, సరస్వతీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి- మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనిలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, తాపేశ్వరం శ్రీ చైతన్యలో గ్రాడ్యుయేషన్ డే, ఫ్యామిలీ గ్లోరీ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి నాయుడు రామచంద్రరావు, మండల అభివద్ధి అధికారి ఐదం రాజు మాట్లాడుతూ విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రైమరీ విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్, లక్ష్మినారాయణ, వైస్ ప్రిన్సిపాల్ రాము, డీన్ అరుణ్, సత్యవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులకు నేరుగా సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తున్నామని ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఏలేశ్వరంలో 'జగనన్నే మా భవిష్యత్తు' విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల కోసం దళారులను ఆశ్రయించాల్సి వచ్చేదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా నేరుగా సంక్షేమ ఫలాలు అందించి ప్రజలు మన్ననలు పొందిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు నీరుకొండ రామకుమారి, వైస్ ఎంపిపి చిక్కాల రాజ్యలక్ష్మి, వైసిపి నాయకులు అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవింద్, నీరుకొండ సత్యనారాయణ, అడపా పార్థసారథి, బి.అప్పలరాజు, బుద్ధ ఈశ్వరరావు తదితరులున్నారు.

మత్స్యకార సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మత్స్యకార సమస్యలపై పోరాడతామనిపిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ అన్నారు. మే 8న నిర్వహించే మత్స్యకార గర్జన సభ కోసం ఉప్పాడలో స్థలాన్ని మాజీ ఎంఎల్ఎలు పిల్లి అనంతలక్ష్మి, వనమాడి కొండబాబు, నాయకుడు యనమల కృష్ణుడుతో కలిసి ఆయప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మత్స్యకార గర్జన సభకు ముఖ్యఅతిథిలుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర హాజరవుతారని తెలిపారు. సుమారు 20వేల మంది మత్స్యకారులు హాజరవుతారని తెలిపారు. వారి వెంట నాయకులు అనిశెట్టి సత్యానందరెడ్డి, సూరాడ రాజు, సనపయ్య ఉన్నారు.

భవిత కేంద్రానికి సామగ్రి అందజేత

ప్రజాశక్తి-కొత్తపేట

గౌతమినగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రానికి బోధనోపకరణాలను, ఆట వస్తువులను గోలకోటివారిపాలేనికి చెందిన గొలకోటి జగన్మోహనరావు, సత్యవతి దంపతుల కుమారుడు గొలకోటి వెంకట సత్యనారాయణ అందించారు. రూ.15వేల విలువ చేసే ఈ వస్తువులను ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎం.హరిప్రసాద్ పాల్గొని మాట్లాడారు. భవిత సెంటర్ అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలన్నారు. అనంతరం దాత మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులను భవిత కేంద్రానికి తీసుకురావాలని తల్లిదండ్రులను కోరారు.

చెరువును ఆట స్థలంగా మార్చాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కూళ్ల గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చెరువును పూడ్చివేసి ఆట స్థలంగా మార్చాలని గ్రామస్తులు కోరారు. దళితవాడకు ఆనుకుని ఉన్న చెరువు ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉందన్నారు. ఆ చెరువును పూడ్చివేసి ఆటస్థలంగా మార్చాలని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్‌కు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

జగన్ పాలనతో ప్రజాసేవకు నూతన భాష్యం

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రజా సేవలకు జగన్ తన పాలనతో నూతన భాష్యం చెప్పారని వైసిపి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. జగ్గంపేటలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. వారి సమస్యలున అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు చెరుకూరి జయరాజ్, గొల్లపల్లి శ్రీను,ఆకుల శ్రీధర్, వైసిపి నాయకులు కె.ప్రసాద్, పి.వీరబాబు, ఎన్.అప్పారావు, కె.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ


ప్రజాశక్తి -కరప

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్లు గురజనాపల్లి పబ్బినీడి పాపారావు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం వివి.రమణమూర్తి తెలిపారు. శుక్రవారంతో ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం 9వ తరగతి వరకు వార్షిక పరీక్షలు పూర్తి అయ్యాయన్నారు. పదోతరగతిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఐ.ప్రసాదరావు, తాను తయారు చేసిన మెటీరియల్‌ను అందించామన్నారు. వేసవి సెలవుల్లో ఈ స్టడీ మెటీరియల్ చదువుకోవాని సూచించారు. ప్రతి ఏడూ స్టడీ మెటీరియల్ అందచేస్తున్న ఐ.ప్రసాదరావు మాష్టారును విద్యాభిమాని బొడ్డు అప్పారావు, సహ ఉపాధ్యాయులు అభినందించారు. పిఎంసి ఛైర్మన్ పి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలు, పథకాల పురోగతి, వైద్యాధికారుల పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పారా మెడికల్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్ల ఖాళీల సంఖ్య, ఆరోగ్యశ్రీ సేవలు, కోవిడ్ కేసులు, శాంపుల్స్ సేకరణ, కోవిడ్ పరీక్షలు, ఎన్సీడీ సర్వే, కంటి వెలుగు పథకానికి సంబంధించి జరుగుతున్న శస్త్ర చికిత్సలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేలా ప్రభుత్వం ప్రారంభించిన వివిధ కార్యక్రమాలు, పథకాలు విజయవంతం అయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామన్నారు. మిగిలిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జిల్లాలో కోవిడ్ కేసులు నమోదు అవుతున్నందున వైద్యాధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. పిహెచ్‌సిలో రోజు వారీ కోవిడ్ పరీక్షల సంఖ్య పెంచాలన్నారు. ఎన్‌సిడి, ఫీవర్ సర్వే కార్యకలాపాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆర్.రమేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డి.హేమలతదేవి, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ కర్త పి.రాధాకష్ణ, డిఐఒ ఐ.ప్రభాకర్, వివిధ విభాగాల వైద్యాధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

వాతావరణం అనుకూలంగా ఉన్నందున నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పీలు, జాయింట్ కలెక్టర్లతో ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సిఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కృతికాశుక్లా, జెసి ఇలాక్కియ, ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్, డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, జడ్‌పి సిఇఒ ఎన్‌వివి.సత్యనారాయణ తదితరులు వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. మే 9న 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ప్రారంభం, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం అమలు, జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో పురోగతి, మన బడి నాడు నేడు పనులు కార్యక్రమాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల పటిష్ట అమలుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం అమలు, నాడు-నేడు పనులు, సమగ్ర భూ సర్వే పనులు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం పురోగతికి సంబంధించి కలెక్టర్ జిల్లా ప్రగతిని వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుపై దష్టిసారించి, లక్ష్యాల మేరకు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎం.శ్రీనివాసు, పిఆర్ ఎస్ఇ ఎం.శ్రీనివాసు, ఐసిడిఎస్ పీడీ కె.ప్రవీణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, ఉద్యాన అధికారి బివి.రమణ, సిపిఒ పి.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా సేవలందించిన గోగు వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. ఆయన ఉద్యోగ విమరణ సభను శుక్రవారం నిర్వహించారు. ఆయన్ని పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.రవిశంకర్, కాశీ సత్యనారాయణ, సాధనాలు బాబు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రలో సదుపాయాలు కల్పించాలి

కనకాలపేట అంగన్‌వాడీ సెంటర్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మహిళా సంఘం అధ్యక్షురాలు మాగాపు సుబ్బలక్ష్మి డిమాండ్ చేశారు. పిల్లలు తరగతి గదిలోనే స్టోర్ రూమ్, కిచెన్, తదితర పరికరాలు ఉండటంవల్ల పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వేర్వేరు రూములు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం పిల్లలకు వడ్డిస్తున్న ఆహారాన్ని ఆమె రుచి చూసి పరిశీలించారు.

మహిళా ఉద్యోగులకు 2గంటల పని తగ్గింపు

ప్రభుత్వశాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల సంక్షేమార్థం పుదుచ్చేరి ప్రభుత్వం విధులు హాజరులో ప్రత్యేక మినహాయింపు ఇస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నెలలో మూడు శుక్రవారాల్లో ఇంటివద్ద పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా ఉదయం 8.45 నుంచి 10.45 వరకు రెండు గంటలపాటు ప్రత్యేక పర్మిషన్ ఇచ్చారు. డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ ఫైలును ఎల్జీ తమిళసై సౌందరాజన్ ఆమోదం తెలిపారు. పబ్లిక్ సర్వీసెస్, ఆసుపత్రులు, పోలీస్ స్టేషన్స్, విద్యాసంస్థలకు, అత్యవసర పనుల్లో ఉన్నవారికి ఈ ప్రత్యేక పర్మిషన్ వర్తించదని స్పష్టం చేశారు.

ఏడుగురికి కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఏడుగురికి కారుణ్య నియామకాల్లో భాగంగా ఉద్యోగాలు కల్పించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా నియామకపత్రాలు అందించారు. ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇచ్చామని తెలిపారు. కొత్తగా ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఒ జిఎస్‌ఎస్.శ్రీనివాసురావు తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మేడేలో అన్ని విభాగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం కొండపల్లిలో అర్జున్ అధ్యక్షతన సిఐటియు ఆధ్వర్యంలోని భవన నిర్మాణ, అంగన్‌వాడీ, ఆశా, మిడ్డేమీల్స్ వర్కర్స్ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో కార్మిక హక్కులు నిర్వీర్యమవుతున్నాయన్నారు. వీటి పరిరక్షణ కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. మే 1న జరిగేలో ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంగాధర్, తులసి, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సికి కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట ప్రభుత్వాసుపత్రికి స్నేహ ఎంటర్ ప్రైజెస్ అధినేత పాలకుర్తి సురేష్ 50 కుర్చీలను అందించారని మెడికల్ ఆఫీసర్ శర్మ తెలిపారు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది శ్రీను, 108 సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. సిహెచ్‌సి వైద్యాధికారి రమేష్ వైసిపి నాయకులు ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో వీటిని ఆసుపత్రికి అందించారు.

సోషల్ ఆడిట్‌పై శిక్షణ

ప్రజాశక్తి -కరప

సోషల్ ఆడిట్‌పై హెచ్ఎంలకు శిక్షణ నిర్వహించామని ఎంఇఒ కెబి.కృష్ణవేణి తెలిపారు. శుక్రవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం చంద్రన్న సమావేశ మందిరంలో నిర్వహించారు. సోషల్ ఆడిట్ జిల్లా పర్యవేక్షకులు సిఎంఒ చామంతి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించారు. మండలంలోని 65 పాఠశాలల హెచ్ఎంలు హాజరయ్యారు.రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ మూర్తి సోషల్ ఆడిట్‌పై శిక్షణ ఇచ్చారు.

పెద్దాపురం డిఎస్‌పిగా లతాకుమారి

ప్రజాశక్తి - పెద్దాపురం



పెద్దాపురం డిఎస్‌పిగా కె.లతాకుమారి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేప ట్టారు. ఇప్పటివరకు ఆమె పోలవరం డిఎస్‌పిగా పని చేశారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జి డిఎస్‌పిగా మురళీమోహన్ బాధ్యతలు నిర్వహించారు. సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు నూతన డిఎస్‌పిపి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు.

విద్యుత్ నగర్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి అమలాపురం

డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఐ.వి ఆధ్వర్యంలో విద్యుత్ నగర్ సమస్యలపై మున్సిపాల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐ.వి మాట్లాడుతూ వెంటనే సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ సొసైటీ సభ్యులు డాక్టర్ మంగిన వెంకటేశ్వరరావు, అడ్వకేట్ చింతపల్లి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

29న కళాసమితి వార్షికోత్సవం

పజాశక్తి - రాజోలు

ఎస్అర్ఎల్‌జి 60వ వార్షికోత్సవం పొదలాడ ఇందిరాకాలనీలో కళాసమితి భవనం వద్ద ఈ నెల 29,30 తేదీల్లో జరగనున్నట్లు కళాసమితి అధ్యక్షులు పిల్లెల్ల వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాపాక వర ప్రసాద్‌రావు, ఎంపిపి కేతా శ్రీనివాస్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, టివి, రేడియో ఆర్టిస్టులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ వార్షికోత్సవాల్లో భాగంగా సంస్కతిక సంబరాల సమ్మేళనం, పౌరాణిక, సాంఘిక పంచరత్నాలు, పద్య నాటక ప్రదర్శనములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో కళాభిమానులు పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాసమితి సభ్యులు భాస్కర్ల రాజేశ్వరి, తోలేటి నరసింహం, మద్దుల మణి, భాస్కర్ల విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

డ్రైడేపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని సిరిపల్లి పంచాయతి పరిధిలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ, వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం. ఎం.సుచరిత, ఎంఎల్‌హెచ్‌పి. ప్రసన్న గ్రామంలో పర్యటించి దోమల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటీవల వర్షాలు పడుతున్నందున మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలకు కారణమైన దోమలు బాగా పెరిగే అవకాశం ఉందని, అవి వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పి.రమాదేవి, సిహెచ్.విమలకుమారి, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.